ChimataMusic.com
Patha Patala Parnasala

# అలివేణీ ఆణిముత్యమా.. నీ కంట నీటిముత్యమా

చిత్రం: ముద్దమందారం (1981)

పాడినవారు: బాలు, జానకి

సంగీతం: రమేష్ నాయుడు

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

అలివేణీ ఆణిముత్యమా.. నీ కంట నీటిముత్యమా

ఆవిరి చిగురో.. ఇది ఊపిరి కబురో

స్వాతివాన లేత ఎండలో.. జాలినవ్వు జాజి దండలో

అలివేణీ ఆణిముత్యమా.. నా పరువాల ప్రాణముత్యమా

జాబిలి చలువో.. ఇది వెన్నెల కొలువో

స్వాతివాన లేత ఎండలో.. జాజిమల్లి పూలగుండెలో

ChimataMusic.com
Patha Patala Parnasala

అలివేణీ ఆణిముత్యమా..

చరణం 1:

కుదురైన బొమ్మకి.. కులుకు మల్లెరెమ్మకి

కుదురైన బొమ్మకి.. కులుకు మల్లెరెమ్మకి

నుదుట బొట్టు పెట్టనా.. బొట్టుగా

వద్దంటే ఒట్టుగా!

అందాల అమ్మకి.. కుందనాల కొమ్మకి

అందాల అమ్మకి.. కుందనాల కొమ్మకి

అడుగుమడుగులొత్తనా.. మెత్తగా

అవునంటే తప్పుగా!

అలివేణీ ఆణిముత్యమా..

నా పరువాల ప్రాణముత్యమా

<u>చరణం 2:</u>

పొగడలేని ప్రేమకి.. పొన్నచెట్టు నీడకి

పొగడలేని ప్రేమకి.. పొన్నచెట్టు నీడకి

పొగడదండలల్లుకోనా.. పూజగా

పులకింతల పూజగా!

తొలిజన్మల నోముకి.. దొరనవ్వుల సామికి

తొలిజన్మల నోముకి.. దొరనవ్వుల సామికి

చెలిమై నేనుండిపోనా.. చల్లగా

మరుమల్లెలు చల్లగా!

ChimataMusic.com
Patha Patala Parnasala

అలివేణీ ఆణిముత్యమా..

నీ కంట నీటిముత్యమా..ఆఆ..ఆఆ

జాబిలి కలువో ఇది వెన్నెల కొలువో

స్వాతివాన లేత ఎండలో.. జాజిమల్లి పూలగుండెలో

అలివేణీ ఆణిముత్యమా..

అలివేణీ ఆణిముత్యమా..